బీఆర్కేభవన్‌లో కమిటీ చైర్మన్ శివశంకర్‌తో సమావేశమైన ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, పీఆర్టీయూ టీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు

50% ఫిట్‌మెంట్ ప్రకటించాలి: పీఆర్టీయూ టీఎస్

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులకు 50శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని పీఆర్టీయూ టీఎస్ కోరింది. కనీస వేతనంగా రూ.35 వేలను ఖరారు చేయాలని విజ్ఞప్తి చేసింది. పీఆర్టీయూ టీఎస్ ప్రతినిధి బృందం మంగళవారం బీఆర్కేభవన్‌లో కమిటీ చైర్మన్ శివశంకర్, సభ్యుడు రామయ్యతో భేటీ అయ్యింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు పలు అంశాలను పీఆర్సీ కమిటీ ఎదుట ప్రస్తావించారు. నూతన హెల్త్‌స్కీంను రూపొందించి అమలుచేయాలని, ఎయిడెడ్, మాడల్ స్కూళ్ల టీచర్లు, గురుకుల అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాలివ్వాలని, హెల్త్‌కార్డులు అమలుచేయాలని, రూ.398 వేతనంతో పనిచేసిన టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. భేటీలో మాజీ ఎమ్మెల్సీలు పూల రవీందర్, బీ మోహన్‌రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పీ వెంకట్‌రెడ్డి, పీఆర్‌జీటీఏ అధ్యక్షుడు వీ దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీకి అనుగుణంగా వేతనాలుండాలని టీఎస్ యూటీఎఫ్ కోరింది. సంఘం నేతలు మంగళవారం పీఆర్సీ కమిటీతో భేటీ అయ్యారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, లక్ష్మారెడ్డి, వెంకట్, రాజశేఖర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి ఉన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ టీఎస్ నేతలు పీఆర్సీ కమిటీని కోరారు. భేటీలో ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం పర్వత్‌రెడ్డి, జీ సదానందంగౌడ్, సదయ్య, జే గజేందర్, కందుకూరి దయానంద్, పోల్ రెడ్డి, ఇఫ్తికారుద్దీన్, పీ రామసుబ్బారావు, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సయ్యద్ సాబేర్ పాల్గొన్నారు.

మహిళా సమాంతర రిజర్వేషన్లు అమలు

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజినీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీల్లో మహిళా సమాంతర రిజర్వేషన్లు అమలు చేయనున్నట్టు మంగళవారం టీఎస్‌పీఎస్సీ అధికారులు వెల్లడించారు. పోస్టుల వివరాలు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు ప్రకటించారు. 12 సెప్టెంబర్ 2022లో మొత్తం 837 పోస్టులతో నోటిఫికేషన్ జారీ అయ్యింది.

10 వరకు ఎడ్‌సెట్ దరఖాస్తుల గడువు

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఎడ్ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎడ్‌సెట్ దరఖాస్తుల గడువును అధికారులు ఈ నెల 10 వరకు పొడిగించారు. రూ.250 ఆలస్య రుసుముతో ఈ నెల 13 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని తెలిపారు. ఈ నెల 13 నుంచి 15 వరకు దరఖాస్తుల ఎడిటింగ్‌కు అవకాశమివ్వగా, ఈ నెల 20 నుంచి హాల్‌టికెట్లు జారీచేస్తారు. ఈ నెల 23న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు.

క్రిశాంక్ బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

తీర్పును నేటికి రిజర్వు చేసిన కోర్టు

నాంపల్లి కోర్టులు, మే 7 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బెయిల్‌పై మంగళవారం ఇన్‌చార్జి కోర్టు 7వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వాదనలు ముగిశాయి. షరతులతో బెయిల్ మంజూరు చేయాలని, నిందితుడికి ఐపీసీ సెక్షన్ 468 వర్తించదని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఎలాంటి ఫోర్జరీ జరుగకుండానే ఐపీసీ సెక్షన్ 468ను పెట్టారని తెలిపారు. ఇటీవల అమిత్‌షా మార్ఫింగ్ వీడియో కేసులో కాంగ్రెస్ సోషల్‌మీడియా ప్రతినిధులపై నమోదైందని, వారిని అరెస్టు చేయరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఉత్తర్వు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కీలకదశలో ఉన్న తరుణంలో బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వెన్నెముకగా ఉన్న క్రిశాంక్ సేవలు ముఖ్యమని, బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. నిరుడు ఓయూ ఇచ్చిన నోటీసు, ఇటీవల జారీచేసిన సెలవు నోటీసుకు మధ్య వ్యత్యాసం గురించి పోలీసులు విచారణ చేపట్టకుండా కేసును నమోదు చేశారని తెలిపారు. విద్యుత్తు, నీటి కొరత ఉన్నదన్న విషయాన్ని తప్పుపట్టడంలో అర్థంలేదని, రాజకీయాలను అడ్డంపెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యర్థి పార్టీకి చెందిన వారిపై కేసులు నమోదు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు బుధవారానికి తీర్పును రిజర్వు చేసింది.

'చర్ల' ఘటనలో మరో ముగ్గురిపై చార్జీషీటు

హైదరాబాద్, మే 7(నమస్తే తెలంగాణ): మావోయిస్టు సానుభూతి పరుల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో నిరుడు ఆగస్టులో డ్రోన్లు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకొన్న కేసులో మరో ముగ్గురిపై జాతీయ దర్యాప్తు సంస్థ సోమవారం చార్జీషీటు దాఖలు చేసింది. గతంలో ఇదే కేసులో ఎనిమిది మందిపై చార్జీషీట్ ఫైల్ అయ్యింది. భద్రతా బలగాలపై నిఘా ఉంచేందుకు డ్రోన్లు, అడ్డుకొనేందుకు ఆయుధాలు సప్లయ్ చేస్తున్నారని కమల, పరారీలో ఉన్న హిడ్మా, బడే చొక్కారావు అలియాస్ దామోదర్‌పై ఎన్ఐఏ అభియోగాలు మోపింది. వారిపై ఐపీసీ సెక్షన్ 120 బీ, యూఏ(పీ) చట్టంలోని 17, 18, 20, 38, 39, 40 సెక్షన్ల కింద, పేలుడు పదార్థాల చట్టంలోని సెక్షన్ 4 కింద చార్జీషీట్ దాఖలు చేశారు.

'విక్టోరియా'లో విచారణ

- దాదాపు 6గంటల పాటు ఎంక్వయిరీ
- రికార్డులు తీసుకెళ్లిన అధికారులు!

హైదరాబాద్, మే7 (నమస్తే తెలంగాణ): సీఎంవో ఆదేశాలతో విక్టోరియా మెమోరియల్ హోం రెసిడెన్షియల్ స్కూల్ సూపరింటెండెంట్‌పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏడీ ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీడీ, హోం హనరరీ సెక్రటరీ కిషన్ బృందం మంగళవారం ఉదయమే హోమ్‌కు చేరుకున్నది. సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి, పూర్వ స్టోర్‌కీపర్, ప్రిన్సిపాల్, ఇతర సిబ్బందిని అధికారుల బృందం విచారించింది. అనుమతుల్లేకుండా విదేశాలకు వెళ్లడం, విద్యార్థతలు తదితర అంశాలపై లోతుగా విచారించినట్లు సమాచారం. రాజమండ్రి వెళ్తున్నట్లుగా లీవ్ తీసుకున్న తేదీల్లో దుబాయ్ వెళ్లినట్లుగా అధికారులు గుర్తించినట్లు తెలిసింది. సూపరింటెండెంట్ పాస్‌పోర్ట్, విద్యార్థతలు, ప్రమోషన్లకు సంబంధించిన పత్రాలన్నింటినీ వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. హోమ్‌లోని లాకర్‌ను తెరిచి అందులో వస్తువులను పరిశీలించినట్లు తెలిసింది. రూమ్‌లో పలు వెండి ఆభరణాలను గుర్తించినట్లు సమాచారం. మరో రెండు లాకర్లు ఉండగా, వాటి తాళాలు లేవని హోం సిబ్బంది బదులివ్వడంతో త్వరలోనే పోలీస్, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటిని తెరిచి పంచనామా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.



STONE BENCH FILMS
Invenio Origin
PURATCHI THALAPATHY VISHAL IN
ZEE STUDIOS
Sree Siri Sai CINEMAS
భరణి ప్రొడక్షన్
GET READY FOR THE HAT TRICK COMBO
రత్నం
STORY - SCREENPLAY - DIALOGUE - DIRECTION
HARI
DEVI SRI PRASAD
M.SUKUMAR
T.S.JAY
2వ వారం
KAL RAMAN - S SOMASEGAR - KALYAN SUBRAMANIAM
ALANKAR PANDIAN
PRODUCED BY KAARTHEKEYEN SANTHANAM - ZEE STUDIOS
AP & TELANGANA THEATRICAL RELEASED BY
SREE SIRI SAI CINEMAS
శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM,
PVR గలేరియా - పంజాగుట్ట 1.45PM,
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 4.30PM
AMB ఎఎంబి సినిమాస్ ఎ/సి - గచ్చిబౌలి 1.30PM,
GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.30PM
వెంకటేశ్వర - కరీంనగర్, శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్,
SVC సినిమాస్ - గద్వాల్, వెంకటేశ్వర - కోదాడ,
వెంక